బెంగుళూరు పోండి. అక్కడినుంచి నాకు మనియార్డరు చెయ్యండి." అని నాదగ్గరున్న పదిహేను రూపాయలు యివ్వబోయాను. "మీ కెందుకు లెండి. అంతశ్రమ. ఈదీనురాల్ని గురించి జాలి పడేవారు మీరొక్కరైనా ఉన్నారని తల్చుకుంటూ ప్రాణాలు విడుస్తాను. ఇంకొక పావుగంటలో రైలొస్తాంది. అదేనాకు శరణం. మీ కెప్పుడేనా నామోహనుడు కనిపిస్తే నాతుదినమస్కారం చెప్పండి" అని గుటకలు మింగుతూంది ఆస్థితి చూచేసరికి నాకుకూడా కళ్ళమట నీళ్లొచ్చినంత పనయింది. నిష్కల్మషప్రేమ తత్వంకాబోలను కున్నాను.

"ఫరవాలేదు పుచ్చుకోండి" అని బలవంతపెట్టా.

"............"

"పోనీమీరు నాతోరండి బెంగుళూరుకు టిక్కట్టు కొనిపిస్తాను."

"అమ్మయ్యో, నేను మీతోరావటమే ఈవూళ్ళో నేనంటే కిట్టనివాళ్ళు చాలామంది న్నారు. మీతో వస్తూంటే అనుమానపడతారు. మాతండ్రికి తెలుస్తే మీమీద పగపట్టి మీకపకారం చేస్తాడు" ఈవాక్యాల్ని యిట్టి చూస్తే నేనిచ్చే సొమ్ము ఆవిడ గ్రహించేలాగు కనిపించింది.

"అయితే మీరే కొనుక్కోండి టిక్కట్టు' అని ఆవిడకి సొమ్మిచ్చాను.

"మీమే లెన్నటికి మరవను. మీకు నేను పొరపాటున శ్రమయివ్వటమే కాకుండా డబ్బు విషయంలో మీకు యిబ్బంది కలగచేశాను. క్షమించండి" అని స్టేషనువైపు అతిఆతురతగా సూటుకే సుచ్చుకు పోయింది. నేను లాడ్జికొచ్చేశాను.

మరి నాలుగురోజులకి ముక్కోటి యేకాదశొచ్చింది. ఆరాత్రి నేను మాలాడ్జిలో మేడమీద నిద్రబోతున్నాను. బాండు, భోగంమేళం మొదలైనవాటితో టౌను ఊరేగిం పొచ్చింది. మాలాడ్జికింద భోగంవాళ్లు నృత్యం చేస్తున్నారు. నేనులేచి కిటికీలోంచి చూచాను. కలా నిజమాఅను కున్నాను. తలుపు తెరుచుకుని డాబామీది కొచ్చాను. నాకళ్ళను నేను నమ్మలేకపోయాను. క్రిందికిదిగి మేళం దగ్గిరకొచ్చాను. గజ్జకట్టిన యిద్దర్లోను ఒకర్తె నన్నుచూచి చిరునవ్వునవ్వి చిన్న సైటు పారేసింది. దొంగని తేలుకుట్టినట్టుగా నేనుపోయి మేడమీద పడుకున్నాను.

ఇంతకీ ఆసైటు వేసేనమ్మాత్రెవరు ?

పి. వి. సత్యనారాయణమూర్తిరాజు.

---

# పరివర్తన.

కించిజ్ఞులు— హృదయ దౌర్బల్యము గలవారు—అద్దానిని ఇంద్రభవనమని, సౌఖ్యాస్పదమని, ఆనందనిలయ మని తలతురు. ప్రాజ్ఞులదృష్టిలో అది కేవల మొక భూలోక నరకమందిరము. పాపకూపము. సజ్జనులా భవనమును సమీపింప వెరతురు. అదియొక సంపన్నుని విలాసభవనము.

భవన ప్రాంగణమున సోఫాపై ఆసీనుడై మిత్రమండలిచే బరివృతుండైన సంపన్నుడు. మోహిల నాతని యాజ్ఞలకై అనిమిష నేత్రముల

తో ఎదురుచూచుచు చేతులుజోడించి వినమ్రుడై నిలచి యున్న ఒక భృత్యుడు.

సంపన్నుడు:—లేర్ఖాన్, క్రొత్తపేకలు కొని తీసుకొచ్చేవా ?

భృ:—తెచ్చానుప్రభూ.

సం:—డాక్టరుబాబు ఎప్పుడొస్తాడు ?

భృ:—నేడేవస్తానని శెలవిచ్చారు.

(నిశ్శబ్దము)

మరుక్షణములో 'బుర్రు-బుర్రు' మనుచు వచ్చిన కారునుండి డాక్టరు మధుసూదనరావు ప్రత్యక్షం.

సం:—గుడ్ మార్నింగ్, డాక్టర్ !

డాక్టర్:—వెరీగుడ్ మార్నింగ్ ! (సోత్సాహముగ) మదన్, నేడొక చిన్నతమాషాచేశా, ఒకసారి లోపలికిరా, సంగతంతా తెలియజేస్తాను.

* * * *

"నేను కూర్చున్న పెట్టెలోకే ఒంటరిగా వచ్చి కూర్చుంది. క్రమక్రమంగా పరిచయం కలిగించుకున్నా. ఈవూళ్ళో ఆమె సోదరిఉన్నదనిన్నీ, ఇదే ఆమెకు గమ్యస్థానమైనట్లున్నూ తేలింది."

"అయిన ?"

"స్టేషన్‌లో ఇద్దరమూ బండిదిగినాము. నాకోసం వేచియున్న కారులో నేను త్వరితంగా వస్తూయుండగా త్రోవలో మన శ్యామలాల్ కనిపించాడు. విషయమంతా అతగాడికి విశదపరచి, ఎట్లైనఆమెను తీసుకొస్తే గొప్పబహుమానం దొరుకుతుందని చెప్పా."

"శబాస్! అతను అద్వితీయ మేధావి, ఎట్లైనఆమెను తీసుకురాగలడు."

* * * *

"మనోహరీ, నీవింక మారుమాటాడవద్దు"

"సోదరా, విద్యాధికుడవైన నువ్వే యుక్తాయుక్త వివేకం లేకుండా దురాచారులకీ, దుర్వ్యసనాలకీ లోనై యిట్టి నీచవృత్తులకి పాల్పడితే జనసామాన్యం ఎలాఉద్ధరింప బడుతుంది? అధఃపతిత మవుతూవున్న మనహిందూమతము పవిత్రహైందవ ధర్మాలు—ఏవిధంగా పరిపాలింపబడతాయి ?"

"చిత్తరంజనీ, పైత్యరోగికి ఔషధపదార్థాలు మోస్తరుగా నీఉపదేశాలు కామరోగార్తుడనైన నాకు అరుచ్యాలు. ఆలశ్యం చెయ్యకు. రా, ఒక్క నిముషం నీ బాహుపంజరంలో బంధించి—బెల్లంకన్నా, పంచదారకన్నా, తేనెకన్నా, అమృతంకన్నా తియ్యనైన నీఅధరామృతం తనివిదీర గ్రోలనియ్యి,"

(పైనబడబోవును)

"ఛీ! ఛండాలుడా! దుర్మార్గవర్తీ!, ఎందరు సాధ్వీమణుల్ని యిల్లా భంగపరచావో, నీమోసకృత్యాల బారిపడి ఎందరు మహిళామణులు అమూల్యాలైన తమ మానప్రాణాల గోల్పోయారో—నీపాపాలకి నిష్కృతిలేదు. ఆర్తత్రాణ పరాయణుడైన పరమేశ్వరుడు అచిరకాలంలోనే నీపాపాలకి తగినఫలితం కలగజేస్తాడు. ప్రస్తుతం నీకీ స్వల్పశిక్ష చాలు."

(సమీపమున బల్లపైనున్న సారాయి సీసాతో తలపైగొట్టి పారిపోవును.)

* * * *



“ రఘుపతిరాఘవ రాజారామ్!,
పతిత పావన! సీతారామ్!. ”—భిక్షాందేహి జననీ,—భిక్షాందేహి ”

“ ఎవరునాయనా—ఎవరు ? ”

“ తల్లీ, ఈదీనని గుర్తింపజాలవా? ”

“ నాయనా స్ఫురించడంలేదు. ”

“ జననీ, ఒకప్పుడు నీఆగ్రహ గర్భిత దృగ్జాలాన్ని బరపినంతమాత్రంచేత పరివర్తిత హృదయుడైనటువంటి ఒక పాపాత్ముడు వీడు. నీవునా తల్లివి. గాఢసుషుప్తి జెందియున్న నాఅంతరా

246

త్మని మేల్కొలిపి, నాలోని అజ్ఞానాంధకారాన్ని పారద్రోలి, జ్ఞానతేజాన్ని ప్రతిష్ఠించిన దేవతా స్వరూపిణివి నువ్వు, మాతా, అనుగ్రహించి సుధాకర కిరణ సదృశాలైన నీచల్లటి చూపుల్నొకసారి ఈదీనుడిపై ప్రసరింప జెయ్యితల్లీ"

(నుదుటిపై మచ్చనుచూపును.)

"నాయనా, పశ్చాత్తప్త హృదయుడవైన నీపాపాలు పరిహరించబడ్డాయి. నువ్వెంతో ధన్యుడివి. సదా మద్యపానాది దుర్వ్యసనాలచేత మైమరచి, యుక్తాయుక్తాలు తెలియక సాధ్వీమణులైన రమణుల్ని వంచింపదలచే కాముకలోకానికాదర్శ ప్రాయుండ వగుదువుగాక!

చను!, మాతృ ఋణవిమోచనాయత్తచిత్తుడవై."

"ధన్యుణ్ణి తల్లీ—ధన్యుణ్ణి,"

(వెడలిపోవును.)

వి. వి. యస్. సత్యనారాయణరావు.

---

## నారిస్టువాచీ.

రిస్టువాచీలు ఈరోజుల్లో చాలామంది ధరిస్తున్నారు. ఒక్కమగవాళ్ళే కాకుండా, ఆడవారుకూడా పెట్టుకొంటున్నారు వీటిని. మొత్తం మీద రిస్టువాచీలు ధరించడం ఒకఫేషను అయిపోయింది ఇప్పుడు. చేతికి రిస్టువాచీ పెట్టుకోడం మాటిమాటికి ఒక్కసారి చెయ్యిపైకెత్తి టైము చూచుకోడం మహాపని, నిముషనిముషానికి వున్న గ్రేటు పీపులు లాగ. అంత పనివున్న గ్రేటుపీపులు కూడా వీరు టైము చూచుకొనే అన్నిమాట్లు చూచుకోరనే తలుస్తాను. ముఖ్యంగా వీరి వుద్దేశ్యం తమరు కూడా రిస్టువాచీ ధరించామని చుట్టుప్రక్కల వున్న అందరికి తెలియాలని కాబోలని అనుకుంటాను నేను.

ఏదిఏలావున్నప్పటికి, ఈవాచీలు ధరించేవారిలో కొన్ని కేటగిరీలున్నాయి. నిజంగా కొనుక్కొని వాచీలు ధరించేవారిది ఒకరకం. మామగారివద్దనుండి ప్రెజంటు కొట్టి వాట్లని మేక్ యూసాప్ చేసేవారి దొకరకం. భార్యల కున్న వాటిని తమసొత్తేయన్నట్లు ధరించేవారి దొకరకం. చుట్టాలుగాని, స్నేహితులుగాని, ఈవాచీని నీవురుగున్న మంచి రిపేరరువద్ద బాగుచేయించమని ఇచ్చినదాన్ని, బాగుచేయించి తమ సొంతంలాగ చేతులకు ధరించి, తాముకూడా పెద్దఫేషనబుల్ జంటిల్లాగ తిప్పుకొని తిరిగే మహానుభావుల రకం ఒకటి.

ఇలాంటి రకాలు ఇంకాచాలా వున్నయి. కాని నాకూ ఈరకాలకు ఏమీసంబంధం లేదు. నారకానికి ఈరకాలకి చాలా తేడా వుంది. నారకం అదో తమాషారకం. అంటే నేను ఒకళ్ళ రిస్టువాచీ చెక్కేసి ధరించేరకం కాదనుకోండి. ఈతమాషారకం ఏమిటో పాఠకులే వూహిస్తారు నాకు రిస్టువాచీ ఏవిధంగా వచ్చిందో చెప్తే.

అసలు నాకు రిస్టువాచీ లేదు. మాక్లాసులో వున్న విద్యార్థుల కందరికీ ఇవి వున్నాయి. నాకెప్పుడైనా క్లాసులో విసుగుగావుండి, ఈపీరీడ్‌కు టైము ఇంకా ఎంతవుంది? అని నాప్రక్కను వున్న స్నేహితుని ఎవనినైనా అడిగితే, అబ్బా ఏమిటోయ్! అస్తమానూ టైముఎంతయింది! ఎంతైంది? అని చంపుతావు. నీవుకూడా ఒకరిస్టు